తెలుగు దినపత్రిక

# డైలీ రిపోర్ట్

DAILY REPORT

THE LARGEST TELUGU DAILY NEWS PAPER

ఎడిటర్: బక్క రవీందర్   సంపుటి:1 . సంచిక 182   గురువారం,13-02-2025

Hyderabad · Rangareddy · Mahaboob Nagar · Medak · Karimnagar · Warangal · Khammam · Nalgonda. Adilabad. Nizamabad.




## కోళ్లు మృత్యువాత

బర్డ్ ఫ్లూ గోదావరి జిల్లాలను వణికిస్తోంది. బర్డ్ ఫ్లూ పేరు చెప్తేనే ప్రజలు హడలెత్తిపోతున్నారు. కోళ్లకు సోకిన ఈ వైరస్.. కొన్ని రోజుల్లోనే లక్షలాది కోళ్లను బలి తీసుకుంది. ఈ కోళ్లను పరీక్షించిన భూపాల్‌లోని హై సెక్యూరిటీ ల్యాబ్ రిపోర్ట్ సైతం.. దీనిని బర్డ్ ఫ్లూ వైరస్‌గా నిర్ధారించింది. ఈ వైరస్ కోళ్ల నుండి మనుషులకు కూడా సంక్రమించే అవకాశం ఉండటంతో యంత్రాంగం అప్రమత్తమైంది. ఆయా ప్రాంతాల్లో రెడ్ జోన్లు ప్రకటించింది.

# తెలంగాణలో మళ్లీ కులగణన

జరాష్ట్రంలో ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు రీసర్వే నిర్వహించనున్నట్లు వెల్లడి

సర్వేలో పాల్గొనని వారి కోసం ఈ నిర్ణయం తీసుకున్నామన్న ఉపముఖ్యమంత్రి

రాష్ట్రంలో 3.1 శాతం జనాభా సర్వేలో పాల్గొనలేదని వెల్లడి

తెలంగాణా బ్యూరో, డైలీ రిపోర్ట్,   ఫిబ్రవరి12

తెలంగాణ రాష్ట్రంలో మరోసారి కులగణన చేపడుతున్నట్లు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రంలో ఫిబ్రవరి 16 నుంచి 28వ తేదీ వరకు సర్వే నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఇదివరకు చేసిన సర్వేలో పాల్గొనని వారి కోసం మరోసారి కులగణన చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు చెప్పారు.తెలంగాణ రాష్ట్ర జనాభాలో 3.1 శాతం మంది ఇదివరకు జరిపిన సర్వేలో పాల్గొనలేదని, ఈ నేపథ్యంలో వారిని రాష్ట్ర జనాభా లెక్కల్లోకి తీసుకురావడం కోసం మరోసారి సర్వే చేయాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో దాదాపు 25 రోజుల పాటు సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించారు. ఈ సర్వేతో పాటు కులగణన కూడా చేపట్టి ఇందుకు సంబంధించిన నివేదికను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రవేశపెట్టారు.

